సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
అన్నమయ్య
శుక్రవారం 11 ఏప్రిల్ 2025 : పేజీలు 8



# గరుడ వాహనంపై జగదభిరాముడు వీరవిహారం

- అత్యంత కమనీయంగా సాగిన గ్రామోత్సవం
- భక్తులను అలరించిన మహిళల చెక్క భజనలు, కోలాటాలు, కేరళ వాయిద్యాలు

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం రాత్రి టిటిడి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గరుడ వాహనంపై శ్రీ కోదండ రామస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో పలు రకాలైన కనకభూషణ పుష్ప తరువులతో అత్యంత శోభాయమానంగా అలంకరించి గరుడ వాహనంపై ఆశీనులను గావించి ఏకశిలానగరం పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. వేదమంత్రాల, మంగళ వాయిద్యాల, కేరళ వాయిద్యాల, మహిళల చెక్కభజనల, కోలాటాల నడుమ స్వామి వారి గ్రామోత్సవం వేడుకగా సాగింది. ఈ ఉత్సవంలో అత్యధిక సంఖ్యలో పుర ప్రజలు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని కర్పూర నీరాజనాలు పట్టారు. సతీ సోదర సమేతంగా శ్రీ కోదండరామస్వామి గడవాహనంపై ఆశీనులై తిరుగుతుండగా భక్తులు సందర్శించుకున్నారు. యధాశక్తిగా టెంకాయ మిగతా 2లో



# ఇదేందయ్యా ఇది,,, బులుగు చొక్కాకు పచ్చరంగు

శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పౌర్ణమి రోజున ఒంటిమిట్టలో రాములోరి కళ్యాణానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులకు, తమ పార్టీ నాయకులకు ఒంటిమిట్ట మండలంలోని కొందరు టీడీపీ నాయకులు కట్టించిన ఫ్లెక్సీలలో రాజంపేట వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి నిలువెత్తు ఫొటో ఉండటం చూసి ఇదేందయ్యా ఇది. ఇది మేము ఎక్కడ చూడలే అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు




- వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేకు ఫ్లెక్సీలు కట్టిన టీడీపీ నాయకులు
- సీఎం చంద్రబాబుకు కట్టిన ఫ్లెక్సీల్లోనూ మేడా నిలువెత్తు ఫొటో
- ఒంటిమిట్ట రాములోరి సాక్షిగా దిగదారుతున్న రాజకీయం

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: మొన్నటివరకూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేగా ఉన్న మేడా మల్లికార్జునరెడ్డి ఆయనకు ఎమ్మెల్యే టికెట్ రాలేదని గుర్రుమనడం, పోయిన ఎన్నికల్లో సైలెంట్‌గా ఉండడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆయన వైఎస్సార్సీపీకి రాజీనామా చేయడం గానీ, టీడీపీ సభ్యత్వం తీసుకోవడంగానీ జరగలేదు. మిగతా 2లో




# ట్రయల్ రన్నా.. లేక భక్తులకు ట్రబుల్ రన్నా..!







- కళ్యాణానికి ముందే భక్తులకు అష్ట కష్టాలు,,,
- ఫైల్ రాణి పేరుతో భక్తులకు డివోటీస్ డార్క్ వాక్
- మూడు గంటలకు పైగా వాహనాలు నిలిపివేత,,,
- శ్రీరాముని దర్శనం కోసం వృద్ధులు పిల్లలు మహిళలు తీవ్ర ఇబ్బందులు,,,

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఒంటిమిట్టలో నేడు రాములోరి కళ్యాణం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు గురువారం ట్రయల్ రన్ పేరిట భక్తులను సాయంత్రం నాలుగు గంటల నుండి దాదాపు 8 గంటల వరకు రాత్రిపూట అని కూడా చూడకుండా రెండు కిలోమీటర్లు నడిపించారు (డివోటీస్ డార్క్ వాక్). స్వామివారి కళ్యాణం శుక్రవారం రాత్రి కాబట్టి ఉదయమో, మధ్యాహ్నమో ట్రయల్ రన్ నిర్వహించుకునే అవకాశం ఉన్నా అధికారులు ఎందుకని ఇలా చేశారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. పైగా అధికారుల వాహనాలకు ఈట్రయల్ రన్ నుంచి మిగతా 2లో



## డైట్ కళాశాలలో ఐసిటి ల్యాబ్ ప్రారంభం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి డైట్ కళాశాలలో ఆధునిక సాంకేతికతకు తోడ్పాటుగా ఐసిటి ( కంప్యూటర్ ల్యాబ్ ను రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వీరభద్రారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ప్రారంభించినట్లు డైట్ కళాశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రారెడ్డి మాట్లాడుతూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, వీడియోలు, అనిమేషన్ల ద్వారా పాఠాలను ఆసక్తికరంగా బోధించవచ్చునని తెలిపారు. గణిత, శాస్త్రం, భౌగోళికం వంటి విషయాలలో విజువల్ డెమాన్‌స్ట్రేషన్లు అందించడం సులభం అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంటరాక్టివ్ లెర్నింగ్ టూల్స్ (అప్‌లు, గేమ్స్, క్విజ్‌లు) ద్వారా విద్యార్థుల ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు స్వయంగా పరిశోధించి నేర్చుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు.డైట్ కళాశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ టెస్టులు, ఈ-పుస్తకాలు, సిమ్యులేషన్ల ద్వారా అభ్యాసాన్ని మెరుగుపరచవచ్చునన్నారు. విద్యార్థుల ప్రగతిని ఆన్లైన్ ద్వారా గుర్తించి, వారికి సరైన మార్గనిర్దేశనం చేయవచ్చు అని తెలిపారు. అనంతరం ఐసిటీ లెక్చరర్ అసదుల్లా మాట్లాడుతూ టెక్నాలజీ ద్వారా ఉపాధ్యాయులు నూతన బోధనా విధానాలు, శైలీలను నేర్చుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, జాఫర్, రెడ్డయ్య, నాగేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 268 దేవాలయాలకు అర్చకుల ఏర్పాటు



రామాపురం మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలోని 268 దేవాలయాలకు అర్చకులను ఏర్పాటు చేస్తున్నామని అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని గురువారం బండపల్లి సూర్యనారాయణపురం లో శ్రీ మల్లాలమ్మ తల్లి ఆలయం గువ్వల చెరువు. ఓబుల్ రెడ్డి గారి పల్లి. యర్రమ రెడ్డి గారి పల్లి. రాచపల్లి. వడ్డేపల్లి.పర్వత రెడ్డి గారి పల్లి. నల్లగుట్టపల్లి పాతపల్లి కర్ణపు వాండ్ల పల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాల్లో 268 దేవాలయాలకు దూపదీప నైవేద్యం కొరకు అర్చకులను ఏర్పాటు చేసుకొనుటకు లభిదారులు అర్చకులు దేవుని మొక్కు.పూజ. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని. ఆ దరఖాస్తులను ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాలను పరిశీలించామన్నారు. అర్చకులు దేవాలయాల్లో సక్రమంగా పూజలు చేయకుండా ఉంటే అటువంటి వారిపైనా గ్రామస్తుల ఫిర్యాదు చేసినచో వారిని వెంటనే తొలగించడం జరుగుతుందన్నారు. గుడిలో పూజలు. ధూప దీప నైవేద్యాలు చేసే అర్చకులకు ఒక్కొక్కరికి ప్రభుత్వం నుండి రు 10 వేలు రూపాయలు వారికి వేతనం రూపంలో అందిస్తారు అన్నారు. దేవాలయాల్లో అర్చకులను పరిశీలించిన అనంతరం ఈ నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు.

## గరుడ వాహనంపై జగదభిరాముడు వీరవిహారం



(మొదటి పేజీ తరువాయి)తాంబూలం కర్పూరము, పండ్లు ఫలాలు పూలమాలలు భక్తితో సమర్పించి నిరాజనాలు అందించారు. రామనామ సంకీర్తనలతో భక్తిరస భావనలతో గ్రామోత్సవం సాగింది. పురాణ గాథలోకి వెళ్తే శ్రీ మహా విష్ణువు వాహనం గరుత్మంతుడు. గరుత్మంత వాహనంపై భక్తులకు దర్శనం కల్పిస్తున్నాడు సతీ సోదర సమేతంగా శ్రీరామచంద్రుడు.. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు వాహనంగా, దాసుడుగా, శుకుడుగా, ఇంజామరగా, అనేక సేవలందిస్తూ నిత్య సురులలో అగ్రగన్యుడుగా వైనతేయుడు శ్రీ కోదండరామ స్వామిని వహించి కదిలే తీరు సందర్శనయమైనది.108 దివ్య దేశాలలో గరుడ సేవ అత్యంత ప్రాధాన్యతమైనదిగా చెప్పబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి అధికారులు పుర ప్రజలు పాల్గొన్నారు.







## బులుగు చొక్కాకు పచ్చరంగు

**(మొదటి పేజీ తరువాయి)**మేడా మల్లికార్జున్ రెడ్డి గురించి తెలిసినోళ్లు మాత్రం ఒంటిమిట్ట రాములోరి సన్నిధిలో కళ్యాణం సందర్భంగా వేసిన ఫ్లెక్సీలు చూసి బులుగు చొక్కాకు పచ్చరంగు ఆయన వేయించుకున్నాడా, మండల నాయకులు అత్యుత్సాహానికి పోయి వేసేశారా అని నవ్వుకుంటున్నారు. మరో విషయం ఏమంటే ఏఫ్లెక్సీలోనూ మేడా పేరు వేయలేదు. పేరు కింద ఏహోదా రాయాలో తెలియక పేరే తీసేశారనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు, నాయకులు వచ్చే కార్యక్రమంలో ఇలాకొందరు టిడిపి నాయకులు అత్యుత్సాహంతో చేసిన పనులవల్ల అటు క్యాడర్లోను ఇటు పార్టీలోనూ ఎవరు మన ఎవరు తన అనే అనుమానాలు కలుగుతున్నాయని పలువురు తెలుగు తమ్ముళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పార్టీని భ్రష్టు పట్టించేందుకే ఇలాంటి పనులు,,,**

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాములు వారి కల్యాణ వేడుకలలో కొంతమంది టిడిపి నాయకులు వేసిన ఫ్లెక్సీలు పార్టీని భ్రష్టు పట్టించేందుకేనని, సాక్షాత్తు ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా అధ్యక్షుడు తో కలిపి వైసీపీ మాజీ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ డ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం చూస్తుంటే నిజంగా పార్టీ కోసం కష్టపడిన తెలుగు తమ్ముళ్లకు ఆవేదన కలుగుతుందని, ఇలాంటి రాజకీయాల వల్లనే రాజంపేటలో టిడిపి నష్టపోయిందని, ఇప్పుడు కూడా ఇలాగే వ్యవహరించడం బాధాకరమని, మరి ఇది ఎవరి ప్రోద్భలమో తెలియదు కానీ, పార్టీని దిగజారితే ఎందుకు రాములోరి సాక్షిగా కొందరు ప్రయత్నిస్తున్నారని పలువురు తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## ట్రయల్ రన్నా.. లేక భక్తులకు ట్రబుల్ రన్నా..!




**(మొదటి పేజీ తరువాయి)**మినహాయింపు కల్పిస్తూ వాళ్ల వాహనాలను వదిలిపెట్టారు. సామాన్య భక్తుల వాహనాలను మాత్రం రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆపేశారు. అసలు ఎటువంటి సమాచారం లేకుండా దాదాపు నాలుగు గంటల పాటు ట్రాఫిక్ ని మళ్లించడంతో గురువారం సాయంత్రం రాములోరి వేడుకలను చూద్దామని వచ్చిన అనేకమంది భక్తులు చీకటిలో కాళ్లు ఈడ్చుకుంటూ గుడి దగ్గరికి వెళ్లారు. వృద్ధులు చిన్నపిల్లలయితే అంత దూరం నడవలేక, వెనుతిరిగి వెళ్లలేక ఇలాంటి చర్యలు ఎవరికోసమో అని, ముఖ్యమంత్రి శుక్రవారం నాడు కల్యాణానికి హాజరవుతుంటే గురువారం నాలుగు గంటల నుండి ట్రయల్ రన్ అని పేరుతో 8 గంటల వరకు ఆపేయడం పట్ల పలువురు భక్తులు అధికారుల తీరును, ప్రభుత్వ వ్యవహారాన్ని ఘాటుగానే విమర్శించారు.

**ట్రయల్ రన్ సరే భక్తుల ఇబ్బంది సంగతేంటి**

రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్ అని దాదాపు నాలుగు గంటలసేపు వాహనాలను ఆపేసి భక్తులకు కళ్యాణానికి ముందే అధికారులు చుక్కలు చూపించారు. అది ఎంతలా అంటే వారు ట్రాఫిక్ మళ్లించిన ప్రాంతంలో విద్యుత్ ఉండదు, కనీసం పలానా సమయం నుండి పలానా సమయం వరకు దారి మళ్ళీ ఇస్తామని ముందుగా సమాచారం ఉండదు. ఎవరైనా అడిగితే సమాధానం ఉండదు, సోషల్ మీడియా లో కూడా అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇలా చేయడం పట్ల పలువురు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఎప్పుడు కళ్యాణం రోజు ఉదయం 9 గంటల నుండి వాహనాలను నిలుపుదల చేసి ట్రాఫిక్ మళ్ళించే వారని , మరి ఈ ఏడాది మాత్రం భక్తుల మనోభావాలతో మాత్రం అధికారులు ఆడుకున్నారని, స్వామి వారి కళ్యాణం ముందు రోజు భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే విధంగా అధికారులు తీసుకున్న చర్యలు పట్ల పలువురు భక్తులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. మొత్తానికైతే నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు ఒంటిమిట్ట ప్రాంతంలో వెళ్లే వాహనాలకు, భక్తులకు మాత్రం చుక్కలు కనపడ్డాయి. మరి కళ్యాణానికి ముందు రోజే ఇలా వ్యవహరిస్తే ఇక కళ్యాణం రోజు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి గారి భద్రత అతి ముఖ్యమే అయినా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.











# ఆలయ షాప్ రూముల వేలంపాట రద్దు



**– ఏప్రిల్ 30 నాటికి షాపురూంలు ఖాళీ చేయిస్తాం**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని గ్రామ చావడి దగ్గర గంగమ్మ ఆలయానికి సంబంధించిన షాప్ రూముల వేలంపాటను రద్దు పరిచినట్లు గురువారం దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుంచి ఎవరికి తెలియకుండా దేవదాయ శాఖ అధికారులతో గుర్తుచప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు రెన్యువల్ చేసుకుంటూ వేలంపాట నిర్వహించినట్లు చూపుతూ షాప్ రూముల్లో తిష్ట వేశారు.ఈ విషయాన్ని మూడు సంవత్సరాల క్రితం ఒక పత్రిక విలేకరి దేవదాయ శాఖ కర్నూల్ కమిషనరుకి తెలియజేశారు.అప్పుడు దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం వేశారు.దీంతో నెలకి 200 వందల చొప్పున దేవాదాయ శాఖ షాప్ రూములకు అద్దెలు చెల్లించేవారు.ప్రజలతో పోటీపడి మరి దేవాదాయ శాఖకు అధిక ఆదాయం చేకూర్చేవారు. గతంలోని వారే షాపులు దక్కించుకున్నారు.ఇప్పుడు మళ్లీ మూడేళ్ల కాల వ్యవధి ముగియడంతో షాప్ రూములు అద్దెకు ఇచ్చేందుకు వేలం పాటను నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ వేలంపాటకు వచ్చిన ప్రజలు మేము వేలంలో పాడుకున్నా కూడా గతంలో షాపులు ఉన్న వారు రూములు ఖాళీ చేయకుండా కాలం గడుపుతారని ఆరోపించారు.దీంతో మేము ఎందుకు వేలంపాటలో పాల్గొని షాప్ రూంల వేలంపాటలో పాల్గొని పాడి డబ్బులు చెల్లించి,షాప్ రూములు ఖాళీ చేయక,డబ్బులు కట్టిన మేము నష్టపోవాలని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు.షాప్ రూములు ఖాళీ చేపించి వేలంపాట నిర్వహించాలని డిమాండ్ చేశారు.దీంతో వేలంపాట పాల్గొనే వచ్చిన వారిపై గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న మాకే రెన్యువల్ చేయాలని కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.గుడి అభివృద్ధికి దూప,దీప,నైవేద్యాలుకి గండి కొడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండా రెన్యువల్ చేసుకుంటున్న వారికి లీగల్ నోటీసులు ఇచ్చి షాప్ రూములు ఖాళీ చేపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.అలాగే బి.కొత్తకోటలోని దేవాదాయ శాఖ చెందిన అన్ని భూములను మరియు షాప్ రూములకు బహిరంగ వేలం వేసేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.దీనిపై దేవాదాయ శాఖ ఈవో మునిరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 30 నాటికి అన్ని షాపు రూములు ఖాళీ చేయించి షాప్ రూములకు సంబంధించిన వేలంపాట నిర్వహిస్తామని వేలంపాటకు వచ్చిన ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్,దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సరిహద్దుల్లో సూచిక బోర్డు ఏర్పాటు

**దుకాణదారులకు చెత్త బుట్టల పంపిణీ – పెద్దపల్లి గ్రామ సర్పంచ్ తూర్ర చిన్నక్క**







**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 11 న ఒంటిమిట్ట సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి రాక సందర్భంగా పెద్దపల్లి గ్రామపంచాయతీ గ్రామ మహిళా సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సరిహద్దు సూచిక బోర్డు దుకాణదారులకు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేశారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి జే ఎం జే కాలేజ్ సమీపాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పర్యటన సందర్భంగా గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో పంచాయతీ సరిహద్దు సూచిక బోర్డు దుకాణదారులకు చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు రాక సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సరిహద్దు సూచిక బోర్డు దుకాణదారులకు బుట్టలు పంపిణీ కార్యక్రమం చేశామని ప్రతి ఒక్కరూ గ్రామాల శుభ్రంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు పంచాయతీ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం జే ఎం జే కాలేజ్, భాకరాపేట, కనుములోపల్లె, శివునిపల్లి, తదితర గ్రామాల్లో దుకాణదారుల యజమాలకు బుట్టలు పంపిణీ చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివయ్య పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# నేడు,రేపు విశ్వం కళాశాలలో అంతర్జాతీయ సదస్సు ఐసీఈటీఎమ్ - 2025

**– ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి వెల్లడి**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శాస్త్రీయ,సాంకేతిక,మేనేజ్మెంట్ రంగాలలో తాజా అభివృద్ధులపై చర్చించేందుకు రెండురోజుల అంతర్జాతీయ సదస్సు “ఐసీఈటీఎమ్ - 2025” (ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్) జరగనున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ఏప్రిల్ 11,12 తేదీలలో (శుక్ర, శనివారం) జరుగనుందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాల విద్యావేత్తలు,పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు ఈ సదస్సులో పాల్గొనబోతున్నారని ఆయన తెలిపారు.సదస్సులో ఎలక్ట్రానిక్స్,కంప్యూటర్ సైన్స్,మెకానికల్, ఇంజినీరింగ్, మేనేజ్మెంట్,డేటా సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి విభాగాలపై పరిశోధనా పత్రాలు సమర్పించబడతా యని, విద్యార్థులకు ,అధ్యాపకులకు,పరిశోధకులకు ఇది ఒక అరుదైన అవకాశమన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటీ తిరుపతి,జేఎన్టీయూ హైదరాబాద్,విఐటి తమిళనాడు,ఆడామా ఇతోఫియా నుంచి గ్లోబల్ వక్తలు హాజరవతున్నారు.విద్యారంగ అభివృద్ధికి పరిశోధనలో నూతన దిశలకు ఇది మైలురాయిగా నిలవనుంది.పాల్గొనదలచిన వారు కళాశాల అధికారిక వెబ్సైట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు.




# నవజాత శిశువుకు మురుపాలే అమృతం



**రామాపురం మేజర్ న్యూస్:** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రి పాలు అమృతంతోసమానంఅనిఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ పేర్కొన్నారు మండల కేంద్రంలోని అంగ న్వాడి కేంద్రంలో గురువారం గర్భవతుల బాలింతల సమావేశంలో మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులకు సూచించారు అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు త్రాగించడం వల్ల వ్యాధి నిరోధిక శక్తి బిడ్డకు సంపుష్టిగా లభిస్తుంది అన్నారు తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధులు కాకుండా ఉంటాయన్నారు ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్త ప్రసన్న ఆయా గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లిలు పాల్గొన్నారు.

# కర్ణాటక బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన ఫర్దిన్ అహ్మద్,తస్మియా తాజ్





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : బెంగళూరు ఇటీవలే బెంగళూరులో జరిగిన కర్ణాటక బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు” ఫంక్షన్ లో తనదైన ఇంటీరియర్ బిజినెస్ స్థానాన్ని పొంది సినీనటి ఇరువురు ప్రముఖుల చేత అవార్డు అందుకున్న జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైయస్ అన్వర్ భాషా మనవడు, ఎంపీటీసీ రౌఫ్ కుమారుడు ఫర్దిన్ అహ్మద్ మరియూ తస్మియా తాజ్ చేసే కృషి ఈ స్థానం లభించింది అని తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# ఈనెల 21న ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

**రామాపురం మేజర్ న్యూస్ :** ఆదర్శ పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఈనెల 20వ తేదీ నుండి 21వ తేదీకి మార్చడం అయినదని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు రాష్ట్రంలోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025-2026 విద్యా సంవత్సరమునకు ‘6’ వ తరగతి లో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది.20.04.2025 (ఆదివారము) నాడు రాష్ట్రవ్యాప్తముగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా తేది.21.04.2025 నకు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలములో ని ఆ పాఠశాలల యందే 21.04.2025న ఉ.10-00 గం.ల నుండి ఉ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరు. ఆమె తెలిపారు విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్ సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరనీ అన్నారు

# రేషన్ షాపు ప్రారంభోత్సవం



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగళంపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుంచి రెగ్యులర్ డీలర్ లేక మంగళంపల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామ సర్పంచి కాకర్ల శివయ్య నాయుడు చొరవ తీసుకొని రైల్వే కోడూరుటిడిపిఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డితో మాట్లాడి మా గ్రామానికి చౌక దుకా ణాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ముక్కరూపాయలది రెడ్డిని కోరడం జరిగింది. దానికిరూపానంద్రెడ్డిఅధికారులతో మాట్లాడి మంగళంపల్లికి చౌక దుకాణాన్ని ఏర్పాటు చేయవలసిందిగాఅధికారులకు ఆదేశించడం జరిగింది, అధికారులు వెంటనే కాకర్ల వారి పల్లిడీలర్ కు ఇన్చార్జి రద్దు చేసి బొమ్మ వరం డీలర్కు ఇన్చార్జి ఇవ్వటం జరిగింది ,ఈరోజు మంగళంపల్లి సర్పంచి కాకర్ల శివయ్య నాయుడుఆధ్వర్యంలోబియ్యమును మంగళం పల్లి ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.

# మోహిని రూపంలో జగన్మోహనుని గ్రామోత్సవం

– అధిక సంఖ్యలో గ్రామోత్సవంలో భక్తులు హాజరు – అడుగడుగునా జగదభిరామునికి భక్తుల నీరాజనాలు









**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం మోహిని అలంకారంలో శ్రీ కోదండ రామస్వామి ఉత్సవ మూర్తిని అర్చకులు అలంకరించి ఒంటిమిట్ట పురవీధుల్లో గ్రామోత్సవంగా సంచరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టిటిడి ఆధ్వర్యంలో శ్రీ రాముని ఉత్సవ మూర్తిని మోహిని రూపంలో అలంకరించి పల్లకిపై ఆశీనులను గావించి పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. వేదమంత్రాల, మంగళ వాయిద్యాల, చెక్కభజనల, కోలాటాల, కేరళ వాయిద్యాల నడుమ స్వామి గ్రామోత్సవం ఆకాశా న్నింటింది. అడుగడుగునా భక్తులు యధావిధిగా పూజ సామాగ్రి సమర్పించుకుంటూ నీరాజనాలు పలికారు. శ్రీరామచంద్రమూర్తి మోహిని రూప వేషధారియై పల్లకిపై ఆసీనులై దగదగా మెరిసిపోతున్నారు. ఈ గ్రామోత్సవంలో చెక్కభజనలు కోలాటాలు కేరళ వాయిద్యాలు విశేషంగా భక్తులను ఉత్తేజితులను చేశాయి. వేదమంత్రాల నడుమ జగదభిరాముని గ్రామోత్సవం భక్తి పారవస్యంతో కొనసా గింది. ఒంటిమిట్ట ప్రజలే కాకుండా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేశారు. మోహిని వేషధారిలో శ్రీ కోదండరామస్వామి ఉత్సవంలో వస్తుండగా భక్తులు దర్శించుకుని శ్రీరామ కీర్తనలు జపించారు. పురాణ గాథలోకి వెళితే దశావతారంలో భాగంగా శ్రీ మహావిష్ణువు యొక్క మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో అద్భుతంగా వర్ణింపబడింది. ఆనాడు రాక్షసులు దేవతలు క్షీరసాగర మథనం గావిస్తారు. మథించడంలో అమృతం లభిస్తుంది. దేవతలు రాక్షసులు అమృతాన్ని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని తీర్చడం కోసం శ్రీమహావిష్ణువు మోహిని రూప వేషధారి అయి అవతరిస్తాడు. తనకు భక్తులుకానివారుమాయలో ఉంటారని, తనని నమ్ముకున్న వారు ఆ మాయను సులభంగా దాటగలరని చెబుతూ మోహిని రూపం యొక్క అంతర్ధానం. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# మామిడి రైతులకు రాయితీపై ఫ్రూట్ కవర్లు సరఫరా

మామిడి పంటలో పండ్ల కవర్ల వినియోగం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** మామిడి పంట సాగులో ప్రధాన సమస్యలైనా మంగు/మసి తెగులు, పండు ఈగ, తామర పురుగులు, బూడిద తెగులు, మచ్చ తెగులు, కాయ తులుచు పురుగు, పిండి నల్లి మరియు టెంక పురుగులు దాడిని నియంత్రించి నాణ్యమైన పండ్లు దిగుబడికి తోడ్పడుతుంది. ఎలా వాడాలి?పింద దశలో అనగా నిమ్మకాయ/కోడిగుడ్డు పరిమాణంలో పిందెలు ఉన్నప్పుడు పండ్ల కవర్ మధ్యలోకి పిందెలు వచ్చేలా పిందెలకు కవర్లు తొడిగి, కవర్లకు ఉండే తీగ సహాయంతో కవర్లను గాలి లోపలికి చొరబడకుండా పిందెనుండి మూడు సెంటీమీటర్లు పైన తొడిమికి కట్టవలెను. పండ్ల కవర్లు కట్టిన 50 నుండి 60 రోజుల తర్వాత కాయలను కోసుకోవచ్చును. ఉపయోగాలు: 1. మామిడి పండ్లను చీడపీడల బారిన పడకుండా కాయ నాణ్యతను పెంచుతుంది. 2. మామిడి పండ్లకు అధిక ఉష్ణోగ్రతలు, వర్షము, వడగండ్లు, గాలుల వల్ల నష్టం వాటిల్లకుండా కాపాడుతుంది. 3. రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గిస్తుంది. 4. కాయ రూపాన్ని అనగా రంగు, షైనింగ్ మరియు పరిమాణాన్ని మెరుగుపరుస్తుంది .5. మామిడి పండ్ల నాణ్యత ప్రమాణాలు పెరగడం వల్ల అంతర్జాతీయ ఎగుమతులకుఅవకాశంలభిస్తుంది. 6. రైతులకు లాభసాటి ధర లభిస్తుంది. అంతేకాకుండా 40 నుండి 50 రోజుల్లో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. 7. మామిడి పండ్లు పాడవకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.





సబ్సిడీ వివరాలు : ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఒక రైతుకు గరిష్టంగా 10,000 కవర్లను 50% రాయితీపై సప్లై చేయడం జరుగుతుంది. కావున కావలసిన రైతులు ఒక కవర్ కి ఒక రూపాయి 20 పైసలు నాన్ సబ్సిడీని రైతు వాటాగా చెల్లించి ఉద్యాన శాఖ కార్యాలయం,చిట్వేల్ మరియు రైల్వే కోడూరులో కవర్లను పొందవచ్చును అని చిట్వేలు మరియు రైల్వే కోడూరు ఉద్యాన అధికారులు ఆషియా మరియు భాస్కర్ తెలియజేశారు.

# జగన్ పోలీస్ వ్యవస్థకు క్షమాపణ చెప్పాలి

పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** జగన్ పోలీస్ వ్యవస్థకు క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. రాజంపేటలోని పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా రామగిరిలో శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థను, మహిళా పోలీసులను కించపరుస్తూ వైసీపీనేత జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, పోలీసు వ్యవస్థకు జగన్మోహనరెడ్డిగారు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. హింస రాజకీయాలకు మారుపేరైన జగన్ నోటి వెంట ఇలాంటి మాటలే వస్తాయని జనం అనుకుంటున్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా మీకు ఇచ్చిన తీర్పును మీరు అవగాహన చేసుకుని మార్పు చెందాల్సింది పోయి రాష్ట్రంలో రెచ్చగొట్టే విధంగా మీరు ఎక్కడికి పరామర్శకు వెళ్లిన దాన్ని పెద్ద పెద్ద ఎత్తున హింస ప్రేరేపితంగా రెచ్చగొట్టే విధంగా మీరు మాట్లాడడం సబబు కాదు రాష్ట్రంలో ఇప్పటికే మీ వల్ల పెట్టుబడులు లేక పెట్టేవారు లేక వెనక్కి వెళ్ళిపోయాయి. కొత్త ప్రభుత్వం వచ్చి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుంటే మీరు ఇలాంటి చర్యలకు పాల్పడడం మంచి పరిణామం కాదు పోలీస్ వ్యవస్థకు మీరు బహిరంగ క్షమాపణ చెప్పాలని మరొక్కసారి బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి బిజెపి నాయకులు తోట నాగేశ్వరయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని చిత్తూరు రింగ్ రోడ్డుఎస్.ఆర్ కల్యాణ మండపం పక్కన స్వర్గీయ శివాజీ మొహబూబ్ బాషా టిడిపి సీనియర్ నాయకుని కుమారుడు నహవిల్ నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజచేశారు. ఈసందర్భంగా మంత్రికి షాపింగ్‌కాంప్లెక్స్ నిర్వాహకులు గజమాలతో ఘనస్వాగతంపలికారు. అనంతరం భక్తిశ్రద్ధల తో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భూమి పూజకార్యక్రమానికిహాజరైనముఖ్య అతిథుల కు కాంప్లెక్స్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.



# ఘర్షణ కేసులో 9 మంది అరెస్ట్

– మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** గత నెల 31వ తేదీ రాయ చోటి పట్టణం శివాలయం సమీపంలో జరిగిన ఘర్షణ కేసులో 9 మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. గురువారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 రెండు సంవత్సరాల క్రితం అమ్మాయి విషయమై దేశముక్ ఇస్రాన్ అలీ ఖాన్ అను వర్గం వారిని మరొక వర్గం వారు రాయచోటి టౌన్ కొత్తపల్లిలో కొట్టి గాయపరిచినట్లు తెలిపారు. సదరు విషయం మనస్సులో ఉంచుకొని అప్పటి నుండి ఇరు వర్గాల వారు తరుచూ గోడవలు పడుతూ కక్షలు పెంచుకొని ముద్దాయిలు పిర్యాది అయిన దేశముక్ ఇస్రాన్ అలీ ఖాన్ వర్గంలో వారిని చంపాలనే ఉద్దేశంతో గత నెల 31వ తేది రంజాన్ పండుగ రోజు రాత్రి ముద్దాయిలు మోటార్ సైకిల్లలో చిత్తూరు రోడ్డులో గల శివాలయం చెక్ పోస్ట్ వద్దకు వెళ్లి దేశముక్ ఇస్రాన్ అలీ ఖాన్, రియాన్ అలీ ఖాన్ మరియు అహమ్మద్ బాష లపై కట్టెలు, రాడ్లు, చైన్ లతో దాడి చేసి గాయ పరిచారన్నారు. అప్పటి నుండి పరారిలో ఉండగా వారిలో 9 మందిని గురువారం రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ బి. వి. చలపతి వారి సిబ్బంది సహాయంతో అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. అరెస్ట్ చేసిన వారిని కోర్ట్‌లోహాజరు పరుస్తామన్నారు. పరారీలో ఉన్న మిగిలిన 15మంది ముద్దాయిలను కూడాఅరెస్ట్‌చేసి కోర్టు లో హాజరుపరుస్తామని తెలిపారు. అరెస్టు అయిన వారిలో రాయచోటి పట్టణం కొత్తపల్లికి చెందిన ఖాదరవల్లి కుమారుడు సయ్యద్ నూరుల్లా అలియాస్ నూర్, సయ్యద్ బైతుల్లా, లేట్ జాఫర్ సాదక్ కుమారుడు షేక్ ఖదీర్ అహ్మద్ అలియాస్‌ఖాదర్,జాయిద్ భాషా కుమారుడు షేక్ సుహైల్ అలియాస్ గుర్రం, రవి హాల్ ప్రాంతానికి చెందిన షఫీ ఉల్లా కుమారుడు షేక్ మన్సూర్ అలీ, కొత్తపల్లి కు చెందిన మస్తాన్ వలి కుమారుడు షేక్ ఇర్ఫాన్, కొత్తపల్లెకు చెందిన మస్తాన్ వలి కుమారుడు షేక్ ఇర్ఫాన్, కొత్తపల్లి కు చెందిన ఇమామ్ కాసిం కుమారుడు షేక్ షారుక్, కొత్తపల్లికి చెందిన లియాకత్ కుమారుడు పటాన్ రియాజ్ అలీ ఖాన్ అలియాస్ నాజుల్లా ఉన్నట్లు అయన తెలిపారు. వారి వద్ద నుంచి 5 కట్టెలు, 3ఇనుపరాడ్లు, ఒకఇనుప చైను ముద్దాయిల యొక్క 9 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎవరైనా గ్యాంగ్ లుగా ఏర్పడి, ప్రజాశాంతి కి విఘాతం కల్గించే విధంగా ఘర్షణ లకు పాల్పడితే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ముఖ్యంగా యువకులపై తల్లి దండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట అనవసరంగా రోడ్లపై తిరగరాదని, మైనర్లు బైక్ డ్రైవింగ్ చేస్తే బైకును సీజ్ చేయడమే కాకుండా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికేఘర్షణలకు పాల్పడే వారిని వంద మందికి పైగా గుర్తించామని, వారందరినీ బైండోవర్ చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. రౌడీ సీట్లు కూడా ఓపెన్ చేస్తామని, వారు ఎంతటి వారైన ఉపేక్షిం చేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ, అర్బన్ సీఐ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణోత్సవానికి కళ్యాణ వేదిక సిద్ధం

– కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు త్రాగునీరు మజ్జిగ అన్నప్రసాదాలు ముత్యాలు తలంబ్రాలు సిద్ధం

– జిల్లా క్షేత్రస్థాయి అధికారులతో టీటీడీ అధికారులు సమన్వయం కావాలి – టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు





**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో 11వ తేదీ సాయంత్రం నిర్వహించే సీత రామ కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాటు చేయాలని గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన టీటీడీ అధికారుల సమావేశంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో అధికారుల తో చర్చిస్తూ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 వరకు అత్యంత వైభవపీతంగా నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు ,కళ్యాణ వేదికను సిద్ధం చేశామన్నారు. టిటిడి అధికారులు క్షేత్రస్థాయి జిల్లా అధికారులతో సమన్వయం పొంది వస్తున్న భక్తులకు ప్రముఖులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలియజేశాడు. ప్రముఖుల గ్యాలరీల వద్ద నిఘా పెంచాలన్నారు. భక్తులు ఉండే గ్యాలరీల వద్ద ఏ విషయంలో రాజీ పడకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మజ్జిగ మంచినీరు అన్న ప్రసాదాలు భక్తులకుసక్రమంగాసరఫరాచేయాలన్నారు.గ్యాలరీల వద్ద పరిరక్షకులు కచ్చితంగాఉండాలన్నారు.సీతారామకళ్యాణోత్సవంలోరాష్ట్ర ముఖ్య మంత్రి దంపతులు పాల్గొని సీతారామస్వామికి పట్టు వస్త్రాలు ముత్యా లు తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. కళ్యాణ వేదిక వద్ద నిర్మించిన 147 గ్యాలరీలలో సుమారు 60000 మంది భక్తులు సౌకర్యవంతంగా కూర్చొని కళ్యాణాన్ని తిలకించవచ్చన్నారు. భక్తులకు అందరికీ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రతి గ్యాలరీలలో శ్రీవారి సేవకులు పారామెడికల్ టీటీడీ సిబ్బంది కచ్చితంగాఉంటారన్నారు. తలంబ్రాలు వితరణ కోసం మొదటిసారిగా కళ్యాణ వేదిక ప్రాంగణంలో 28 కౌంటర్లు భక్తుల కోసం ఏర్పాటు చేశామన్నారు. కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు ప్రసాదము, ముత్యాలు తలంబ్రాలు కంకణము మజ్జిగ ,మంచి నీరు, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. నడక మార్గాన వచ్చే భక్తులకు 11 షెడ్లు ఏర్పాటు చేసి చలివేంద్రం ఏర్పాటు చేసి పానకము మంచినీరు, మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేశామన్నారు. ఆలయ సమీపంలో 3000 మంది నడిచేం దుకు జర్మనీ షెడ్లు వేశామన్నారు. భక్తులందరూ కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 23 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. టీటీడీ విజిలెన్స్ విభాగం నుంచి 400 మంది, జిల్లా పోలీసు సిబ్బంది 2500 మందిని నియమిస్తున్నా మన్నారు. ప్రత్యేక నిఘా నిమిత్తం 130 సీసీ కెమెరాలు7డ్రోన్లు ఏర్పాటు చేశామన్నారు. సాధారణ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి భద్రతలు పెంచుతున్నా మన్నారు. ఫైర్ ఇంజన్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం ఏర్పాటు చేశామన్నారు. కళ్యాణం లో ఉన్న భక్తులకు అన్నప్ర సాదాలు, మజ్జిగ మంచినీరు అందిస్తున్నామన్నారు. సీతారాములకల్యాణోత్సవాన్నిప్రపంచమంతాఉన్నభక్తులు వీక్షించేం దుకుఏర్పాటుచేస్తున్నామన్నారుఅధికారులకుతగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, హర్షవర్ధన్ రాజు శ్రీధర్, టీటీడీ ఈవోశ్యామలరావు,టీటీడీ,జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతిగ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ధ్యేయం

మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మారుమూల గ్రామానికి సైతం మౌలిక వసతులు త్రాగునీరు గ్రామాల్లో వీధిలైట్లు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయడమే తమ ధ్యేయమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని శుద్ధ మల్ల గ్రామం పాత పంచాయతీ ఆఫీస్ నుండి ఎగువ దళితవాడకు16.80 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్డును గురువారం రాష్ట్ర రవాణా యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక సదుపాయాలు తాగునీరు వీధిలైట్లు డ్రైనేజీ సిమెంట్ రోడ్లు తదితరు సదుపా యాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు మండలాలలోని సమస్యలను పరిష్కరిస్తా మన్నారు గతంలో మండలంలోని సమస్య లను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు రామపురం మండలాన్ని మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి సహకా రంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు మండల ప్రజానీకం పలు సమస్యలపై మంత్రికివినతిపత్రలు సమర్పిం చారు సమస్యలపై అధికారులు చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడికోట కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధిరేవుల రమేష్ రెడ్డి ఆగ్రో వెంకట్రామిరెడ్డి ఆంజనేయులురెడ్డి రాయచోటి అర్చన కాలేజీ అధినేత మదన్ మోహన్ రెడ్డి సరస్వతి పల్లి గ్రామం సర్పంచ్ మునీర్ బాషా గాలివీటి సురేందర్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జి రామకృష్ణ గౌడ్ రేఖం బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

– ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఇంట ర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి మరియు అధ్యాపక బృందం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యా ర్థులకు ప్రభుత్వం అన్నివిధాలుగా తోడ్పాటును అందిస్తోం దన్నారు. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు,నోటుపుస్తకాలు సరఫరా చేస్తోందన్నారు.అదేవిధంగా ఇక్కడ 2025 – 26 విద్యా సంవత్సరానికి ఇం టర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు జరుగుతు న్నాయి.ఈ ప్రవేశాలలో భాగంగా జనరల్ కోర్సులువృత్తి విద్యా కోర్సులు కూడా అడ్మిషన్లు జరుగుతున్నా యన్నారు. పట్టణం పరిసరప్రాంతాలు విద్యార్థుల, తల్లి దండ్రులు ఆలోచించి పిల్లల ఉజ్వల భవి ష్యత్తు కోసం ప్రభుత్వ బాలికల జూనియర్‌కళాశాలలో చేర్పించాలనిప్రిన్సిపాల్‌కోరారు.కార్యక్ర మం లోకళాశాలసీనియర్‌అధ్యాపకురాలు శివ పార్వతిదేవి,శ్రీదేవి, మాలతి,రమణ మరియు కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష తేదీ మార్పు..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరమునకు ‘6’వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది.20.04 .2025 (ఆదివారము) నాడు జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా తేది.21.04.2025 నకు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీమార్పునిగమనించిదరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు ఆదర్శ పాఠశాల యందు 21.04.2025 న ఉ.10-00 గం.ల నుండి ఉ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే



ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరు. విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్ సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.

# పరిహారం చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

– ఉరితాళ్లతో నిరసన తెలిపిన ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రిజర్వాయర్ కోసం తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యమనిముదివేడు రిజర్వాయర్ నిర్వాసిత రైతులు వాపోయారు.గురువారం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉరితాళ్లు మెడకు బిగించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేశారు.ఈ సందర్భంగా సిపిఎంజిల్లాకార్యదర్శిపి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి ముదివేడు రిజర్వాయర్ కోసం భూములు లాక్కొంటే పరిహారం చెల్లించకుండా, పునరావాసం కల్పించకుండా కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికా రుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించలేని పక్షంలో భూములు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రైతులు శ్రీనివాసులు,రాజేష్, వెంకటరెడ్డి, మారపరెడ్డి, తిమ్మారెడ్డి,లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# డైరీ వద్ద పాడి రైతులు నిరసన...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె మదర్ పాల డెయిరీ వద్ద పరసతోపు పంచాయతీ దాదంవడ్డిపల్లికు చెందిన డెయిరీ పాల సేకరణ దారుడు స్వామిరెడ్డి మరియు పాడి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మా పాల సేకరణ కేంద్రంలోని పాలను క్వాలిటీ లేవని తిరస్కరిస్తున్నారని దీంతో మేము ఆర్థికంగా నష్టపోయామని డైరీ అధికారులు కావాలని మా పాలను క్వాలిటీ లేవని చెప్పడంపై అగ్రహం వ్యక్తం చేశారు. మాకు నష్టపరిహారం తో న్యాయం జరగాలని డైరీ ముందు ఆందోళనకు దిగారు. మాకు న్యాయం జరగకపోతే ప్రధాన డైరీ ముందు ఆందోళన చేపట్టడానికి వెనుకాడమన్నారు. ఈ విషయమై డైరీ అధికారి ఫోన్లో మాట్లాడుతూ సామి రెడ్డి డైరీకి చెందిన పాలు క్వాలిటీ లేవని నేను దగ్గరుండి పరీక్షించినట్లు వివరణ ఇచ్చారు.

# ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో 13న మెగా ఉచిత వైద్య శిబిరం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో 13వ తేదీ ఆదివారం నాడు రాయచోటి టౌన్, గాలివీడు రోడ్, శ్రీ చైతన్య స్కూల్ నందు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ క్యాంపు నందు అనుభవజ్ఞులైన డాక్టర్లచేఅన్నిరకములవ్యాధులకు ఉచితముగా చూడబడునని తెలిపారు. కావున నియోజకవర్గప్రజలందరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఈక్యాంపునకుతిరుపతి వెంకటసాయి హృదయాలయ హాస్పిటల్ డాక్టర్ యుగంధర్, డాక్టర్ రమేష్, రాయచోటి యశోద హాస్పిటల్‌కుచెందిన డాక్టర్ యన్.ఆర్.భాస్కర్ రెడ్డి, రాయచోటి ప్రసాద్ తల్లి పిల్లల హాస్పిటల్ కి చెందినడాక్టర్‌గౌతమ్,డాక్టర్‌శ్రీప్రజ్ఞ,తిరు పతి పార్థడెంటల్‌ఆసుపత్రికిచెందినడాక్టర్ కె.వల్లి, డాక్టర్ సుబ్బారెడ్డి, తిరుపతి ఆప్త డాక్టర్‌అగర్వాల్‌ఐఆస్పత్రికిచెందినడాక్టర్ సు మంత్ రెడ్డి హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు




# డేటా భద్రత పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

– మిట్స్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం – ముఖ్యఅతిథిగా హాజరైన అట్టివో సీఈఓ ఆర్యన్ రాజ్‌పుత్





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు గురువారం జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యన్ రాజ్‌పుత్,సి.ఈ.ఓ అట్టివో టెక్నాలజీ సొల్యూషన్స్,హైదరాబాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న కొద్దీ సైబర్ మోసాలు అంతకంతకూ పెరుగుతున్నాయన్నారు. అమాయకుల్ని టార్గెట్ చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు.ఏమాత్రం అనుమానం రాకుండా ఖాతాల్లో డబ్బును ఊహకందని రీతిలో లూటీ చేసేస్తున్నారన్నారు.సైబర్ మాయాజాలంతో సామాన్యులనే కాదు ప్రముఖుల్ని సైతం బురిడీ కొట్టిస్తున్న అనేక ఘటనలు వెలుగుచూస్తున్నాయన్నారు.ఈ నేపథ్యంలో సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి మోసాల బారిన పడకుండా,విద్యార్థులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు.జియో పొలిటికల్ ఒత్తిడి వల్ల సైబర్ వార్ఫేర్ కు దారి దీసిందని డేటా సెక్యూరిటీ ఎంతో ముఖ్యమని,డేటాకు భద్రత ఎంతో ముఖ్యమన్నారు.ప్రస్తుతం వీటిపై పరిశోధనలు ఎక్కువగా జరుగుతున్నాయని, విద్యార్థులు అధ్యాపకులు పరిశోధనలు చేయాలన్నారు.వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని వీటిపై ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయన్నారు.ఈ కార్యకమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,కో–ఆర్డినేటర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శివకుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ శివరంజిని, స్టూడెంట్ కో – ఆర్డినేటర్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొరకూటి రాజు,చల్లా చలపతిల జన్మదిన వేడుకలు

– పెద్దఎత్తున హాజరైన టిడిపి,జనసేన నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి నాయకులు చల్లా చలపతి,కొరకూటి రాజుల పుట్టినరోజు వేడుకలు గురువారం కోళ్లబైలు పంచాయతీ పరిధిలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు టిడిపి,జనసేన నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడ్డి,కోన భాస్కర్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు ప్రభాకర్,రెడ్డి రాయల్, మోహన్ రెడ్డి,డి.రమేష్ రెడ్డి,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రఘు,కోళ్లబైలు ఉపసర్పంచ్ శ్రీనాథ్,హోటల్ శంకర,సల్మాన్, పూర్ణేంద్ర, మంజునాథ్,ప్రదీప్, ఉదయ్,తుమ్మగింజల మల్లి మరియు కూటమి నాయకులు హాజరయ్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాలతో సత్కరించి ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు చల్లా చలపతి,కొరకూటి రాజు అని తెలిపారు.గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు.అంతేకాకుండా కోళ్లబైలు పంచాయతీ పరిధిలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో వీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



# జీవో నెంబర్ 30ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– రాజంపేట మండల తహసిల్దార్ పీర్ మున్ని



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీవో నెంబర్ 30ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పీర్ మున్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అనధికారకంగా ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించి వారి పేరు పైనే ఆ భూమిని ఆన్లైన్లో చేర్చేందుకు ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక పత్రాలు లేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేదవానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, సొంత స్థలం లేక ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదవానికి ప్రభుత్వం డిఫారం ఇవ్వడానికి ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. బిపిఎల్ కింద ఉన్నవారు గ్రామీణ ప్రాంతాల్లో నెలకు పదివేల లోపు ఆదాయం వచ్చేవారు ఇందుకు అర్హులన్నారు. 2019 అక్టోబర్ 15 నాటికి ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. స్లాబు, పై కప్పు ఇటుక గోడలు కలిగిన నివాసాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారన్నారు.కుటుంబంలోమహిళలుమాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులన్నారు. అర్హులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మునుపటి గృహ పథకాలకు లబ్ధి పొంది ఉండకూడదని, వీరికి సంవత్సర ఆదాయం 1.2 లక్షలు ఆదాయం ఉండాలన్నారు. పది ఎకరాలకు మించని మిట్ట భూమి, మూడు ఎకరాలకు మించని తరి, 10 ఎకరాలకు మించని వ్యవసాయ భూమి ఉన్న కుటుంబాలు మాత్రమే బిపిఎల్ కు అర్హులన్నారు. వీరి కరెంట్ బిల్లు 300 యూనిట్లు కంటే తక్కువ ఉండాలన్నారు. 150 చదరపు గజాల వరకు ఆక్రమణ ఉచితంగా క్రమబద్ధీకరించడం జరుగుతుందని కాబట్టి అర్హులైన వారందరూ ఈ పథకాన్ని క్రమబద్ధీకరించడానికి వారి వారి సచివాలయంలో దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని తాసిల్దార్ పీర్ మున్ని సూచించారు.

# మాజీ సైనికుడి కుటుంబానికి రాష్ట్ర కమిటీ బాసట

**– జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్,డీయస్పిలకు వినతి – రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వెల్లడి**






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం,మోరువండ్ల పంచాయతీ పరిధిలోని పెద్దవంకపల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చంద్రగిరి లక్ష్మన్న కుమారుడు వెంకటాద్రికి చెందిన భూమి కబ్జాకి గురి కాగా,మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడుతో కలిసి బాధిత మాజీ సైనికుని కుటుంబాన్ని పరామర్శించారు.అదేవిధంగావారికి జరిగిన అన్యాయంపై సుదీర్ఘంగా చర్చించి,కలెక్టర్ శ్రీధర్,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,మదనపల్లి డీఎస్పీలతో సమావేశమై బాధిత మాజీ సైనికుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందించారు. వినతిపత్రంలో వారి భూమి వారికే ఉంచాలని,కబ్జాకు గురైన భూమికి ప్రత్యేకంగా మరోచోట ఇప్పించాలని,బాధిత కుటుంబానికి మెరుగైన ఆర్థిక సహాయం అందించాలని,ఇళ్ళ స్థలం ఇప్పించాలని మరియు ఉద్యమం చేస్తున్న మదనపల్లి అసోసియేషన్ మాజీ సైనికులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.దీనిపై మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ కలెక్టర్,సబ్ కలెక్టర్ మరియు డీఎస్పీలను కోరగా సానుకూలంగా స్పందించటం సంతోషదాయకమని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు.వాల్మీకిపురానికి చెందిన మాజీ సైనికుని కుటుంబ సభ్యులకు అన్యాయం జరిగిందని తెలిసిన వెంటనే స్పందించిన మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,అసోసియేషన్ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందించారు.రాష్ట్ర నాయకులు మరియు మాజీ సైనికులు ఇంత పెద్దఎత్తున తరలివచ్చి అండగా నిలబడటం ఎంతో సంతోషమన్నారు.రాష్ట్ర కమిటీకి మద్దతు తెలిపిన మాజీ సైనికులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.విశ్వేశ్వర రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్,అనంతపురం,కడప,సత్య సాయి,చిత్తూరు, మదనపల్లి, కర్నూలు జిల్లాల మాజీ సైనికులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శం

**– బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి**




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : ఏప్రిల్ 14 సోమవారం జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా గురువారం కళాశాలలోని బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు కళాశాలలోని ప్రార్ధనా మందిరం వద్ద సమావేశమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫొటోకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం భారత రాజ్యాంగ ప్రవేశకను చదివి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనందరికీ ఆదర్శమని,ప్రతి విద్యార్థి ఆయనలాగా గొప్ప చదువులు చదివి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను అధ్య యనం చేసి వాటన్నింటి మేలుకలయికగా మన రాజ్యాంగాన్ని రూపొందించారని,అలాంటి గొప్పదైన మన రాజ్యాంగ స్ఫూర్తితో భారతీయులంతా ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజా సి.ఎస్ నిర్వహించారు.ఈ సందర్భాన్నిపురస్కరించుకొనికళాశాలలో11వ తేదీ అనగా (శనివారం) వక్తృత్వ పోటీలు,వ్యాసరచన పోటీలు,క్విజ్ కార్యక్రమం ఉంటాయని ఆమె ప్రకటించారు.తదనంతరం కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు,అధ్యాపకేతర సిబ్బంది ర్యాలీగా వెళ్లి బెంగళూరు రోడ్డులోనిఅంబేద్కర్విగ్రహానికిపూలమాలలువేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో జిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.శ్రీనివాసులు,డాక్టర్ డి.చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటినా – సేవే లక్ష్యం





**నందలూరు మేజర్ న్యూస్:** ఉద్యోగ రీత్యా ఎల్లలు దాటినా, సేవే లక్ష్యంగా భావిస్తూ తాను అమెరికాలో ఉన్నప్పటికీ జన్మనిచ్చిన గ్రామానికి, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఉచిత తాగునీటి మినరల్ కేంద్రాలతో పాటు, దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ విరివిగా చేపట్టడం జరిగిందని ఎన్నారై కె.కె.రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామపంచాయతీ లోని అరవపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానం వద్ద శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ శ్రీ నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని ఎన్నారై కె.కె.రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కారంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు, అరవపల్లి లో మినరల్ ఉచిత వాటర్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మినరల్ వాటర్ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విశ్వా వసునామా భక్తి పంచాంగాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకు లు మద్దికేర ఓబులేసు, రాజంపేట రూరల్ సీఐ రమణ నందలూరు ఇన్చార్జి ఎస్ ఐ మోహన్ కుమార్ గౌడ్, నారాయణ రెడ్డి,సుబ్బారెడ్డి, శివరామి రెడ్డి, కృష్ణా రెడ్డి, జంబు రవి,తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పట్టణంలో గురువారం జరిగిన నిశ్చితార్థ వేడుకలు వైఎస్ఆర్సిపి మదనపల్లి సమన్వ యకర్త నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు. నిరంతరం సమాజ సేవ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యే కేజే కూరగాయల మండి నిర్వహకులు దాదాపీర్,ఖాజాపీర్ ఆహ్వానం మేరకు ఆర్.ఆర్.కళ్యాణ మండపం నందు జరిగిన ఖాజాపీర్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన నిస్సార్ అహమ్మదుకు ఖాజాపీర్,దాదాపీర్ ఘన స్వాగతం పలికి పూలమాల, దుశ్శా లువతో ఘనంగా సన్మానించారు.నూతన వధూవరు లను నిస్సార్ అహమ్మద్ ఆశీర్వదించి,శు భాకాంక్షలు తెలియజేశారు.కేజే కూరగాయల మండి యజమానులైన దాదాపీర్,ఖాజాపీర్ సోదరులు మదనపల్లె ప్రజలకు సుపరిచి తులని,వారు చేసే సేవలు అమోఘమని నిస్సార్ అహమ్మద్ కితాబునిచ్చారు. అలాగే వైఎస్సార్సియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ కుమారుడి నిశ్చితార్థం చిప్పిలిలోని చిట్టిఅన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నిస్సార్ అహమ్మద్ తోపాటు పెద్దసంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ముందుగా వేణుగోపాల్ నిస్సార్ అహమ్మదుకు సాదర స్వాగతం పలికారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైసిపి నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారమ్మ ఆలయ పరిసరాలపై పూర్తి సమాచారం ఇవ్వండి

**ఆలయ కమిటీ సభ్యులు**



**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోనినాగిరెడ్డిపల్లిలో ఉన్న మారమ్మ ఆలయం నందు కొన్ని సంవత్స రాలుగా ఆలయంసమయంలో జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యకాలంలో కొందరు ఆలయం ముందు ఉన్న స్థలం తమదని జాతర జరిగే ప్రదేశం లో గోడ నిర్మించారు అని కొన్ని వందల సంవత్సరాల నుండి ఆలయం ఇక్కడ ఉందిఅయినప్పటికీఈమధ్యకాలంలో ఆల యం ఎదురుగా గోడ నిర్మించింది ఆలయ కార్యక్రమాలకు ఇబ్బందులు కలుగుతాయి అని దానిని పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కలెక్టర్ , రెవెన్యూ సిబ్బంది వచ్చి ఆ ప్రహరీ గోడని తొలగిం చడం జరిగింది. కానీ ఆ స్థలం మా సొంత పట్టా అని నేడు మరలా సర్వే రిపోర్టు మండల సర్వేయర్ ఇచ్చినట్లు సమాచారం రావడంతో నూతనంగా ఏర్పడ్డ ఆలయ కమిటీ సభ్యులు మండల డిప్యూటీ తాసిల్దార్ వద్దకు వెళ్లి సమాచార చట్టం కింద ఆ స్థలం ఎప్పుడుఎవరికికేటాయించారోపూర్తి వివరా లు కావాలని కోరడం జరిగిందని కమిటీ సభ్యులుతెలిపారు.దానికిస్పందించిన డిప్యూ టీతాసిల్దార్దీనిపైనత్వరలోనేపూర్తి సమా చారంఅందజేస్తామనివారికిహామీ ఇచ్చారని తెలిపారు.పోతు రాజు మస్తానయ్య, అరిగెల హరిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్త వివాహానికి హాజరైన కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**– నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఎస్.కె.బాషా**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముజీబ్ హుస్సేన్ వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా హాజరయ్యారు. గురువారం జరిగిన పార్టీ కార్యకర్త ముజీబ్ హుసేన్ పెళ్లికి వెళ్లి శు భాకాంక్షలు తెలపడంతోపాటు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని,ప్రతి కార్యకర్తకు పార్టీ వైపు నుండి అన్నివిధాల అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. మైనార్టీల మేలు కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేన్నారు.పార్టీ కార్యకర్త వైవాహిక జీవితం నిండునూరేళ్లు ఆరోగ్యంగా సంతో షంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# టెక్ ఫెస్ట్ - 2025 అన్నమాచార్య యూనివర్శిటీ - రెండవ రోజు ముగింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్శిటీ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన రెండు రోజుల సాంకేతిక మరియు సాంస్కృతిక మహోత్సవం టెక్ ఫస్ట్ ఫస్ట్ -025 ఏప్రిల్ 10న విజయవంతంగా ముగిసింది. ఈ ఫెస్టివల్‌లో పేపర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, కోడింగ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, షార్ట్ ఫిల్మ్ మేకింగ్ వంటి అనేక సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ముగింపు సమావేశానికి జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కాలేజ్, పులివెందుల ప్రిన్సిపాల్ డా. విష్ణు వర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనమాట్లాడుతూ"ఈతరహా టెక్‌ఫెసులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, పోటీ లక్షణాలను పెంపొందించడంతో పాటు, సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకునే వేదికలుగా నిలుస్తాయి. విద్యార్థులు సాధించిన విజయం వారి నిరంతర శ్రమకు ప్రతిఫలంగా భావించాలి" అని పేర్కొన్నారు.వైస్ చాన్సలర్ డా ఈ. సాయిబాబా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ "టెక్ ఫెస్ట్–2025లో సుమారు 2030 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఫెస్టివల్‌లో 10 విభాగాలలో విశిష్టమైన సాంకేతిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేదిక విద్యార్థులకు తమ సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు గొప్ప అవకాశాన్ని కల్పించింది" అని అన్నారు. ఆయన, ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన శాఖల అధిపతులు, సమన్వయకులు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. టెక్ ఫెస్ట్ 2025 ముగింపు సందర్భంగా శాఖలవారీగా విజేతలకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. మొత్తం 2030 మంది విద్యార్థులలో సుమారు 150మంది ఫస్ట్, సెకండ్ థర్డ్ ప్రైజ్‌లు సాధించి తమ







ప్రతిభనుచాటుకున్నారు.ఈసత్కార కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి, వారిలో మరింత ఉత్తేజాన్ని కలిగించిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ , ప్రో చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి , వైస్ చైర్మన్ సి. ఎల్లా రెడ్డి , రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు , డీన్ డా. ఎం. సుబ్బారావు, మరియు విభాగాధి పతులు కీలక పాత్ర వహించారు. ఈ టెక్ ఫెస్ట్ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచిందని వారు అభిప్రాయపడ్డారు.

# సీతారామ కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

### కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి హాజరు - బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి - శ్యామల రావు

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్** : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం గా పేరొందిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11వ తేదీ సాయంత్రం టీటీడీ ఆధ్వర్యం లో పున్నమినాటి జాబిలిలో అంగరంగ వైభవంగా అశేష జనవాహిని మధ్య నిర్వహించబోయే సీతారామ కళ్యాణం ఉత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వేల సంఖ్యలో భక్తజన సమూహం తరలివస్తున్న నేపథ్యంలో టీటీడీ అధికారులు జిల్లాస్థాయి ప్రభుత్వాధికారులతో సమన్వయంగా బాధ్యతలు నిర్వర్తించి సోదర భావం వలె మెలుగుతూ ఎటువంటి కొరత లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ కళ్యాణోత్సవాన్ని దిగ్విజయం చేయాలని గురువారం ఏర్పాటుచేసిన అధికార సమావేశంలో టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. ముందుగా ఆయన కళ్యాణ వేదిక వద్ద గుత్తేదారులు నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఏ విషయంలోనూ రాజీ పడకుండా ఎటువంటి పొరపాటు చేయకుండా స్వామివారి కళ్యాణాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్న ప్రసాదాల , మజ్జిగ మంచినీరు వితరణ, వద్ద, భక్తులకు క్రమబద్ధంగా పంపిణీ చేయాలన్నారు. కచ్చితంగా పరిరక్షకులు గ్యాలరీల వద్ద, ముత్యాలు తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేసే వద్ద ఉండాలన్నారు. మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాలు తీసుకు వస్తున్నారని కావున అధికారులు సమయం పాటిస్తూ తమ జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. గ్యాలరీలలో ఉన్న భక్తులతో గౌరవంగా నడుచుకుంటూ సౌకర్యం కలిగించాలన్నారు. బ్రహ్మోత్సవంలో సహకరిస్తున్న సేవకులకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోటీటీడీజేఈఓవీరబ్రహ్మం, హర్షవర్ధన్ రాజు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**రామాపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి రామాపురం మండలం, సుద్ధమల్ల గ్రామం, చింతలవాండ్లపల్లెలో గురువారం శ్రీరామచంద్ర సీతా లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మంత్రిలకు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రామాపురం మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు. మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి గడికోట కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి

### - ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలి - అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలానికి చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యానవన సహాయకులతో వ్యవసాయం మరియు ఉద్యానవన పంటలపై సమావేశం నిర్వహించారు.మండలంలో ఎంత విస్తీర్ణంలో ఏయే వ్యవసాయ ఉద్యాన పంటలు సాగవుతున్నాయి, పంటకాలం,పంటల దిగుబడి,చీడపీడల నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు అందిస్తున్న సేవలు,అవగాహన కార్యక్రమాలు తదితరాలపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై తగుసూచనలు కలెక్టర్ జారీ చేశారు.వేసవిలో నీటి ఎద్దడి వల్ల వ్యవసాయ ఉద్యాన పంటలు ఎండిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు,పాటించాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కారం,రెవెన్యూ రీ సర్వే సదస్సులలో అందిన దంఖాస్తుల పరిష్కారం తదితరాలపై కూడా రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా బి.కొత్తకోట మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అనంతరం క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండలంలోని బూచుపల్లి గ్రామంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రైతు ఎస్.నగేష్ బాబు పాలీహౌస్ లో చేపట్టిన గులాబీ పూల సాగును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరిశీలించారు.ఈ సందర్భంగా పూలసాగు,నిర్వహణ ఖర్చులు,ఆదాయాలపై రైతును కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.40 లక్షల అంచనాతో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా రోజాపూల సాగును చేపట్టినట్లు రైతు కలెక్టరుకు వివరించారు. పథకంలో భాగంగా 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.అలాగే బీరంగి గ్రామంలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న టమోటా మిరప పంటలను కూడా కలెక్టర్ పరిశీలించి అధికారులు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన, పూల సాగు రైతులందరూ అభివృద్ధి చెందాలని కలెక్టర్ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీడీవో, దిలీప్‌కుమార్,ఉద్యానవనశాఖ అధికారులు, వివిధ శాఖల మండల అధికారులు,రైతులు పాల్గొన్నారు.




# తాలూకా సీఐ కళా వెంకటరమణని కలిసిన వెంకటరమణా రెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తాలూకా సీఐ కళా వెంకటరమణను బుధవారం రాత్రి బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు తరికొండ వెంకటరమణారెడ్డి ఆపార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో తరచూ పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలన్నారు.ఇప్పటి వరకు సీఐ వెంకటరమణ చాలా అద్భుతంగా పనిచేశారని,నేరాలను చాలావరకు అదుపు చేశారని కితాబిచ్చారు.మున్ముందు మరింత బాగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రెటరీ గంధర్వరెడ్డి, యువనాయకులు శ్రీకాంత్,బి.గోకుల్,ప్రవీణ్,శరత్,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

